క్లుప్తంగా

జాబ్‌మేళాకు స్పందన



జాబ్‌మేళాలో ఎంపికైన విద్యార్థులు

మంచిర్యాలఅర్బన్: సాంధరి వివేకవర్ధిని డిగ్రీ కళాశాల, పీజీ కళాశాలల తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్ యూ–లెర్న్ కంపెనీ నిర్వహించిన జాబ్‌మేళాకు విశేష స్పందన లభించింది. తృతీయ సంవత్సరం చదువుతున్న డిగ్రీ విద్యార్థులు 127మంది హాజరు కాగా రాత పరీక్షలో 42మంది విద్యార్థులు అర్హత సాధించారు. రెండో రౌండ్‌లో నిర్వహించిన మౌఖిక పరీక్షలో 18మంది విద్యార్థులను ఎంపిక చేశారు. ఎంపిక చేసిన విద్యార్థులకు కంపెనీ ఆఫర్ లెటర్స్ అందజేశారు. కార్యక్రమంలో యూ–లెర్న్ కంపెనీ హెచ్‌ఆర్ ఎగ్జిక్యూటివ్ మానస్ శర్మ, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, కరస్పాండెంట్ చంద్ర మోహన్‌గౌడ్, టాస్క్ ప్రోగ్రాం అధికారి రాజు తదితరులు పాల్గొన్నారు.

చెక్కు అందజేత



వేమనపల్లి: మండలంలోని కల్మలపేట గ్రామానికి చెందిన సంగం శంకర్‌కు సీఎం సహాయనిధి చెక్కును ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అందజేశారు. కార్యక్రమంలో మండల బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు కోలి వేణుమాధవ్, నాయకులు పాల్గొన్నారు.

పదోన్నతి పత్రాలు అందజేత



శ్రీరాంపూర్: ఎస్సార్పీ 1గనిలో వివిధ కేటగిరిల్లో పని చేసే 37మంది కార్మికులకు పదోన్నతులు కల్పించారు. గనిపై శుక్రవారం జరిగిన కార్యక్రమంలో గని మేనేజర్ విజయ్‌కుమార్, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి చేతుల మీదుగా ఈ పదోన్నతులు అందజేశారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ పదోన్నతులు పొందిన ఉద్యోగులు తమ విధుల్లో మరింత రాణించాలన్నారు. కార్యక్రమంలో ఇంజినీర్ రాజేందర్, అధికారులు శంకరయ్య, శ్రీనివాస్, టీబీజీకేఎస్ నేతలు వెంగళ కుమారస్వామి, ఎంబడి తిరుపతి పాల్గొన్నారు.


రేపు కాసిపేటలో సీపీఐ ప్రజాపోరుయాత్ర

మందమర్రిరూరల్: కాసిపేటలో ఈ నెల 30న నిర్వహించే సీపీఐ ప్రజాపోరు యాత్రను విజయవంతం చేయాలని మందమర్రి పట్టణ సీపీఐ కార్యదర్శి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బెల్లంపల్లి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి, ప్రజాసమస్యల పరిష్కారం కోసం నిర్వహించే ఈ ప్రజాపోరు యాత్రలో అధికసంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

పల్లె దవాఖాన పనులు ప్రారంభం

వేమనపల్లి: నీల్వాయిలో కేంద్ర ప్రభుత్వం ఎన్‌హెచ్‌ఎం నిధులతో నిర్మిస్తున్న పల్లె దవాఖాన పనులకు శుక్రవారం ఎంపీటీసీ సంతోష్‌కుమార్, సర్పంచ్ గాలి మధు భూమిపూజ చేశారు. రూ.16లక్షల నిధులతో ఈ పనులు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో డీఈ శ్రీనివాస్‌గౌడ్, వైద్యాధికారి రాజేష్, ఉపసర్పంచ్ హఫీజాబేగం, మాజీ వైస్ ఎంపీపీ రాజన్న, హెల్త్‌సూపర్‌వైజర్ సరోజన తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ



మంచిర్యాలక్రైం: జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో స్థానిక సీఐ రాజు ఆధ్వర్యంలో ఆకస్మికంగా వాహనాల తనిఖీ నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం 7గంటల నుంచి మూకుమ్మడిగా 28మంది ప్రత్యేక పోలీస్ సిబ్బందితో మూకుమ్మడిగా తనిఖీలు చేయడంతో ఐబీ ప్రాంతంలో ఏం జరిగిందో అని వాహనదారులు, ప్రజలు ఆందోళన చెందారు. హెల్మెట్, డ్రంక్ అండ్ డ్రైవ్, సీట్ బెల్ట్ ధరించని, ద్విచక్రవాహనం మొదలు కొని కార్లు, ఆటోలు, అన్ని రకాల వాహనాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో స్థానిక ఎస్సైలు రాజేందర్, సుగుణకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నెన్నెలలో అకాల వర్షానికి రాలిన మామిడికాయలను కుప్పపోస్తున్న రైతు

పరిహారానికి ఎదురుచూపులు

- ఈదురు గాలులతో ఏటా నష్టపోతున్న మామిడి రైతులు
- ఎనిమిదేళ్లుగా ఆదుకోని ప్రభుత్వం
- రూ.కోట్లలో నష్టం

నెన్నెల: మంచిర్యాల జిల్లా మామిడితోటలకు పెట్టింది పేరు. జిల్లాలోని నెన్నెల, భీమారం, జైపూర్, మందమర్రి, చెన్నూర్ మండలాల్లో వేలాది హెక్టార్లలో మామిడి తోటలు సాగు చేశారు. చెట్లకు వస్తున్న పూతను చూసి సంబుర పడిన మామిడి రైతు ఆ తర్వాత ఈదురు గాలులు వడగళ్ల వర్షాలకు పూత, కాయలు రాలడంతో ఏటా తీవ్రంగా నష్టపోతున్నాడు. సుమారు ఎనిమిదేళ్లుగా మామిడి రైతులు ఇదే పరిస్థితి ఎదుర్కొంటున్నారు. బీమా చేయించినా ప్రభుత్వం నుంచి పరిహారం మాత్రం రావడంలేదు. ఏటా సర్వేలు చేయడమే తప్పా, ఇప్పటివరకు పరిహారం మాత్రం అందడంలేదని మామిడి రైతులు ఆవేదన వ్యక్తం చెందుతున్నారు.

విస్తారంగా మామిడి సాగు..

ఉద్యానశాఖ అధికారుల లెక్కల ప్రకారం మంచిర్యాల జిల్లాలో సుమారు 16వేల హెక్టార్లకు పైగా మామిడి తోటలు ఉన్నాయి. వాతావరణంలో వస్తున్న మార్పుల కారణంగా ఏటా మామిడి రైతులు నష్టాలను చవిచూస్తున్నారు.

రూ.కోట్లల్లో నష్టం...

జిల్లాలో వేలాది హెక్టార్లలో ఏటా కాయలు రాలిపోతుండటంతో నష్టం రూ.కోట్లలో ఉంటుంది. ఉద్యానశాఖ అధికారుల లెక్కల ప్రకారం జిల్లా పరిధిలో ప్రతి సంవత్సరం వేల ఎకరాల్లో మామిడి తోటలు దెబ్బతిని కోట్లకుపైగా నష్టం వాటిల్లినట్లు అంచనా వేస్తూనే ఉన్నారు. కానీ ఇంత వరకు ఒక్కపైసా కూడా ఏ ఒక్క మామిడి రైతుకు అందలేదు. ప్రభుత్వం స్పందించి ఇతర పంటలు పోయినా, మామిడి పంటలతో గట్టెక్కాలని కోరుకుంటున్న రైతులకు ఏటా నష్టం జరుగుతుంది. ప్రభుత్వం స్పందించి పరిహారం అందించాలని జిల్లాలోని మామిడి రైతులు కోరుతున్నారు.

సమగ్ర సర్వే చేపట్టి ప్రభుత్వానికి నివేదిస్తాం



అకాల వర్షాలకు మామిడి తోటల్లో జరిగిన నష్టంపై క్షేత్ర స్థాయిలో సర్వే చేస్తున్నాం. ఈ నెల 16 నుంచి 23వరకు జరిగిన నష్టంపై లెక్కలు వేస్తున్నాం. 23వ తేదీ తర్వాత జరిగిన నష్టంపై మరోసారి సర్వే చేస్తాం. గత సంవత్సరం వరకు వాతావరణ ఆధారిత బీమా చేసుకున్న రైతులకు పరిహారం వచ్చేది. ఇన్సూరెన్స్ చేసుకోవడంపై రైతులు అంతగా శ్రద్ధ చూపడం లేదు. ఈ సారి జరిగిన నష్టంపై నివేదిక ఆధారంగా నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.10వేలు వచ్చే అవకాశం ఉంది. మండలాల్లో పూర్తి స్థాయిలో పంటలు పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక పంపిస్తాం.

– సుప్రజ, బెల్లంపల్లి క్లస్టర్ హార్టికల్చర్ ఆఫీసర్

పరిహారం అందడం లేదు



ఏటా గాలిదుమారం, వడగళ్ల వానలు, ఎండలకు ఏదో ఒక ర కంగా మామిడి పంటకు నష్టం వాటిల్లుతోంది. అధికారులు స ర్వేలు చేసి అంచనాలు వేస్తున్నా రే తప్పా, ఒక్క పైసా పరిహారం కూడా అందడం లేదు. ప్రతిసారి మామిడి రైతు ఏదో ఒక రకంగా నష్టపోతూనే ఉన్నాడు. ప్రభుత్వం స్పందించి పరిహారం అందించాలి.

– జనార్దన్, మామిడి రైతు(ఆవుడం)

ప్రభుత్వం ఆదుకోవాలి



గాలి దుమారం, వడగండ్ల వానతో ఏటా మామిడి కాయలు నేల రాలి నష్టపోతున్నాం. కాతనే అంతంతా మాత్రంగా కాస్తే, అకాల వర్షం ఉన్న కాయలను ఊడ్చుకెళ్తుంది. ఉద్యానవన అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి నష్టంపై అంచనా వేసి పరిహారం అందేలా చూడాలి. నష్టపోయిన మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.

– అరుణ్ సింగ్, మామిడి రైతు నెన్నెల

జర్నలిస్టుల హక్కుల కోసం పోరాటం

- టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు శేఖర్



మాట్లాడుతున్న నగునూరి శేఖర్

మంచిర్యాలటౌన్: జర్నలిస్టుల హక్కుల కోసం మొదటి నుంచీ తెలంగాణ రాష్ట్ర యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు(ఐజేయూ) పోరాడుతుందని యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు నగునూరి శేఖర్ అన్నారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం టీయూడబ్ల్యూజే(ఐజేయూ) జిల్లా ద్వితీయ మహాసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు శేఖర్, విరాహత్ అలీలు హాజరై మాట్లాడారు. వచ్చేది ఎన్నికల కాలం కావడంతో డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచి నెరవేర్చుకునేందుకు ఇప్పటి నుంచే పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఇళ్ల స్థలాలు, ఇళ్లు, ఉచిత విద్య, వైద్యం కోసం ప్రభుత్వం జీవోను తీసుకొచ్చే వరకు యూనియన్ పోరాడుతుందన్నారు. అనంతరం జిల్లా నూతన కమిటీని పెద్దపల్లి జిల్లా టీయూడబ్ల్యూజే అధ్యక్షుడు సంపత్‌కుమార్‌గౌడ్, ఐజేయూ మెంబర్ కాచం సతీశ్, ఎర్రం ప్రభాకర్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రకాశ్‌రెడ్డి, ఆకుల రాజు, మాంతయ్య పాల్గొన్నారు.

నూతన కమిటీ

టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడిగా డేగ సత్యం, ప్రధాన కార్యదర్శిగా పింగిలి సంపత్ రెడ్డి, కోశాధికారిగా కె.వంశీకృష్ణ, ఉపాధ్యక్షులుగా చౌదరి సురేశ్, మల్లెల సంజీవ్, బి.వెంకటేశ్వర్లు, అయిలి రాజేశం, కొండ్ర శ్రీనివాస్, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా కలువల శ్రీనివాస్, టి.కృష్ణమూర్తి, రాయించు రమేశ్, తోట వెంకటేశ్‌లు, జాయింట్ సెక్రటరీలుగా బచ్చల సుభాష్, బి.శివప్రసాద్, దబ్బెట తిరుపతి, ఒజ్జల శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా బి.దేవరాజ్, వైస్ ప్రెసిడెంట్‌గా టి.రవిరాజ్, ఈసీ మెంబర్లుగా పవన్ కుమార్, సబ్బని భాస్కర్, గడ్డం కృష్ణమూర్తి, ఎస్‌వి శ్రీనివాస్, నందనగిరి రాజేశ్వర్, కడారి శ్రీధర్, పి. నగేశ్‌గౌడ్, ఎస్.ఉదయ్ కుమార్, ఏ.రాజేశ్, ఎనగందుల సత్యంలను ఎన్నుకున్నారు.

ఇళ్ల స్థలాలు ఇవ్వాలని జర్నలిస్టుల వినతి



వినతిపత్రం ఇస్తున్న జర్నలిస్టులు

రామకృష్ణాపూర్: మంచిర్యాల జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) జిల్లా కమిటీ నాయకులు శుక్రవారం రాష్ట్ర మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, ప్రభుత్వ విప్ బాల్క సుమన్‌లను క్యాతనపల్లిలో కలిసి వినతిపత్రాన్ని అందించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం గుర్తించి వెంటనే పరిష్కరించాలని కోరారు. టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తోట మల్లేష్‌యాదవ్, గోపతి సత్తయ్య, వెంకటస్వామి, మధు తదితరులు పాల్గొన్నారు.

‘ఆర్‌కేపీ ప్రజలకు చేసిన అభివృద్ధిని వివరించాలి’



మాట్లాడుతున్న సంజయ్

రామకృష్ణాపూర్: అత్యంత ఆర్భాటంగా ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్న ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే బాల్కసుమన్ శనివారం నిర్వహించే సమ్మేళనంలో రామకృష్ణాపూర్ ప్రజలకు ఇక్కడ చేసిన అభివృద్ధి ఏమిటో వివరించాలని టీడీపీ చెన్నూర్ ఇన్‌చార్జి, పెద్దపెల్లి పార్లమెంట్ అధ్యక్షుడు బి.సంజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. క్యాతనపల్లి ఫ్లైఓవర్ నిర్మాణం పదేళ్లుగా నత్తనడకన సాగుతున్నా ఎమ్మెల్యే ఎందుకు పట్టించుకోవటం లేదన్నారు. సింగరేణిపై ఆధారపడి ఉన్న ఆర్‌కేపీలో గనులు మూతపడుతున్నా ఎమ్మెల్యే కిమ్మనటం లేదన్నారు. ప్రధాన రహదారులు, అంతర్గత రోడ్లు అధ్వాన్నంగా ఉన్నా సుమన్ ఎందుకు స్పందించటం లేదని ప్రశ్నించారు. వీటన్నింటిపై ఎమ్మెల్యే సుమన్ ప్రజలకు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాయకులు వాసాల సంపత్, గిర్నాల శ్రీనివాస్, జలీల్, రాజేశ్వర్‌రావు, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

వీవోఏల సమస్యలు పరిష్కరించాలి



కోటపల్లిలో ఆకులు తింటూ నిరసన

కాసిపేట: రాష్ట్ర ప్రభుత్వం వీవోఏల సమస్యలు పరిష్కరించి వెంటనే వారికి న్యాయం చేయాలని బీజేపీ సీనియర్ నాయకుడు కొయ్యాల ఏమాజీ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో వీవోఏలు చేస్తున్న సమ్మె దీక్ష శిబిరాన్ని శుక్రవారం సందర్శించి వారికి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు అట్కపురం రమేష్, ఉపాధ్యక్షుడు పోశం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కేశవ్‌రెడ్డి, జిల్లాకార్యదర్శి గోవర్ధన్, నాయకులు బేరే రామన్న యాదవ్, దూది ప్రకాష్, ఆజ్మీర శ్రీనివాస్ తదితరులున్నారు.

కోటపల్లి: తమ డిమాండ్లను పట్టించుకోవాలని డిమాండ్ చేస్తూ ఐకేపీ వీవోఏలు చేపట్టిన సమ్మె కొనసాగుతుంది. సమ్మెలో భాగంగా శుక్రవారం ఆకులు తింటూ తమ నిరసనను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సురేష్, కార్యదర్శి రమాదేవి, నిట్టూరి రాజన్న, శుక్రాబి, కోశాధికారి మహేశ్వరి, ఉపాధ్యక్షుడు నాగన్న, సంపత్ పాల్గొన్నారు.

ఎన్‌హెచ్ 63 బాధితుల కమిటీ ఎన్నిక

మంచిర్యాలరూరల్(హాజీపూర్): జాతీయ రహదారి(ఎన్‌హెచ్) 63బాధితుల సంఘం హాజీపూర్ మండల కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కందుల రమేశ్(గుడిపేట), ప్రధాన కార్యదర్శిగా చెరుకు శ్రీనివాస్(హాజీపూర్), కోశాధికారిగా జి.భూమయ్య(ముల్కల్ల), ఉపాధ్యక్షుడిగా అంకం శ్రీనివాస్(రాపల్లి), యశ్వంతుల రమేశ్(దొనబండ), సలహాదారులు కోల నర్సింహస్వామి, గూడెల్లి రాజయ్య, కార్యవర్గ సభ్యులుగా ఎంబడి సురేశ్, మోటపలుకుల రమేశ్, గూడ శ్రావణ్, భయ్య సంతోశ్ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గం మాట్లాడుతూ.. రహదారి విస్తరణలో మండలంలోని ఇళ్లు, భూములు కోల్పోతున్న బాధితుల పక్షాన నిలబడి, న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని చెప్పారు. ముఖ్యంగా బాధితులకు న్యాయమైన పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

సంక్షిప్త వార్తలు

సీసీ రోడ్డు నిర్మించాలి



తాండూర్: గ్రామపంచాయతీ పరిధి ఐబీ మసీదు లైన్‌లో సీసీ రోడ్డును నిర్మించి ఇబ్బందులు తొలగించాలని స్థానికులు శుక్రవారం ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు. జాతీయ రహదారి ఐబీ చౌరస్తాకు మసీదులైన్ కేవలం 10మీటర్ల దూరంలో ఉంటుందని, సీసీ రోడ్డు కోసం ఇప్పటికీ అనేక సార్లు ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులను వేడుకున్నా స్పందించలేదని వాపోయారు. లేకపోతే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సాబీర్ హుస్సెన్, గులాబ్, రాజం, బాపు, బాబా, తిరుపతి, దుర్గారాజ్, నరేష్, సత్తయ్య, బషీర్, పవన్, వెంకటస్వామి, రాగులయ్య, సాయి తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు

పాతమంచిర్యాల: ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని కమ్మ సేవా సమితి సంఘం నాయకులు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. లక్ష్మీ టాకీస్ చౌరస్తాలో గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అన్నదానం

బెల్లంపల్లి: మున్సిపాలిటీలోని కాంటా చౌరస్తా వద్ద శుక్రవారం జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో దినసరి కూలీలు, పేదలు, అభాగ్యులకు అన్నదానం చేశారు.

అవార్డు గ్రహీతకు సన్మానం



చెన్నూర్: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో మాల మహానాడు చెన్నూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో దళితరత్న అవార్డు గ్రహీత కంబాల రాజేష్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్, జిల్లా కార్యదర్శి ఎర్రల నర్సింగ్, చెన్నూర్ మండల నాయకులు సుద్దాల సమ్మయ్య, నూకల రమేష్, సమ్మయ్య, శ్రీధర్, శ్రీనివాస్, రంజిత్, మోహన్, కరుణాకర్, కాంతి తదితరులు పాల్గొన్నారు.

సాక్షి సినిమాలు

మంచిర్యాల	
జెమిని సినిమా స్క్రీన్ 1	: ఏజెంట్/దసరా
జెమిని సినిమా స్క్రీన్ 2	: పీఎస్–2/విరూపాక్ష
శ్రీనివాస	: ఏజెంట్
వెంకటేశ్వర	: పీఎస్–2
లక్సెట్టిపేట	
మహానంద	: ఏజెంట్
జన్నారం	
రాఘవేంద్ర	: ఏజెంట్
బెల్లంపల్లి	
రామకృష్ణ	: ఏజెంట్
బాలాజి	: విరూపాక్ష
చెన్నూర్	
శ్రీనివాస	: ఏజెంట్

– మంచిర్యాలటౌన్

వడగండ్ల బాధితులకు చేయూత

జైపూర్: మండలంలోని బెజ్జాల గ్రామంలో ఇటీవల వడగండ్ల వానలకు ఇళ్లు కూలిపోయిన బాధితులకు, రైతులకు మంచిర్యాల రెడ్‌క్రాస్ సొసైటీ ద్వారా టార్పాలిన్ కవర్లు అందించారు.



దండేపల్లి: జేపీఎస్‌ల దీక్షలు



చెన్నూర్‌లో...



కోటపల్లిలో...

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మె

కోటపల్లి: తమ ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా కార్యదర్శులు మాట్లాడుతూ.. తాము ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించడంలేదని, న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శులు రాజశేఖర్, సంతోశ్, స్వర్ణ, రాజన్న తదితరులు పాల్గొన్నారు.


వేమనపల్లి: స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, ఔట్ సోర్సింగ్ కార్యదర్శులు క్రమబద్ధీకరణ కోసం శుక్రవారం సమ్మెకు దిగారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల మండల అధ్యక్షుడు సంతోష్‌రెడ్డి, సభ్యులు సిరాజ్, పోశన్న, సుదర్శన్, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

చెన్నూర్‌రూరల్: స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో శుక్రవారం జేపీఎస్‌లు సమ్మెకు దిగారు. సమ్మెలో మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.


దండేపల్లి: స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమీపంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు రిలే దీక్ష చేపట్టారు. పలువురు మాట్లాడుతూ.. జేపీఎస్‌లకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండలంలోని జేపీఎస్‌లు పాల్గొన్నారు.

జన్నారం: ప్రభుత్వం జూనియర్ పంచాయతీ కార్యదర్శులను, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శులు శుక్రవారం సమ్మె ప్రారంభించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల యూనియన్ అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎజాస్, ఉపాధ్యక్షుడు ప్రసాద్, మధు, సరిత, సభ్యులు శ్రీకాంత్, సాగర్, వరలక్ష్మి, మహేశ్, విశ్వ, భీమ తదితరులు పాల్గొన్నారు.


కాసిపేట: జూనియర్ పంచాయతీ కార్యదర్శులు శుక్రవారం సమ్మెకు దిగారు. సమ్మెలో భాగంగా మండల కేంద్రంలో నిరసన దీక్ష శిబిరాన్ని ప్రారంభించారు. దీక్ష శిబిరాన్ని బీజేపీ బెల్లంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి కొయ్యల ఏమాజీ సందర్శించి వారికి మద్దతు పలికారు.



సమ్మెలో పంచాయతీకార్యదర్శులు



కాసిపేటలో నిరసన దీక్షలో కూర్చున్న జేపీఎస్‌లు



వేమనపల్లిలో...

మేడే పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఐఎఫ్‌టీయూ నాయకులు

శ్రీరాంపూర్: కార్మికుల పోరాట దినోత్సవం మేడేకు సంబంధించిన పోస్టర్‌ను ఐఎఫ్‌టీయూ నాయకులు శ్రీరాంపూర్‌లోని సివిల్ డిపార్టుమెంట్ కార్యాలయం వద్ద శుక్రవారం ఆవిష్కరించారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర అధ్యక్షుడు డీ. బ్రహ్మానందం ఆధ్వర్యంలో పోస్టర్ల ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడే స్ఫూర్తిని దెబ్బతీసే విధంగా పాలకవర్గాలు వ్యవహరిస్తున్నాయని, కార్మికులకు రక్షణ లేకుండా పోయిందని ఆరోపించారు. పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తు ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు. కాంట్రాక్ట్ కార్మికవర్గంపై మరింత శ్రమ దోపిడీ పెరిగిందని, మేడే చికాగో ఉద్యమం మరోసారి రావాల్సి ఉందని హితవు పలికారు. కార్యక్రమంలో ఆ యూనియన్ నాయకులు రాంబాబు, అప్పారావు, శంకర్, బడుగు స్వామి, సమ్మయ్య, సురేశ్, ఎల్లయ్య పాల్గొన్నారు.

చెన్నూర్: మండల కేంద్రంలో తెలంగాణ మోటర్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మే డే ఉత్సవాలను పురస్కరించుకొని పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ చెన్నూర్ డివిజన్ అధ్యక్షుడు మాసాని రమేష్ మాట్లాడారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయక కార్యదర్శి గోపి నాథ్, తెలంగాణ మోటర్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు కే సాయి, తిరుపతి, ఇంతియాజ్, తెలంగాణ హమాలి వర్కర్స్, మిల్లు వర్కర్స్ యూనియన్ కార్యదర్శి తగరం వెంకటేష్, శ్యాం, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

శ్రీరాంపూర్: ఏరియా ఎస్‌ఓ టు జీఎం త్యాగరాజును వీటీసీ అధికారులు సన్మానించారు. ఈ నెలాఖరుతో రిటైర్డ్ అవుతున్న త్యాగరాజును శుక్రవారం వీటీసీలో వీటీసీ మేనేజర్ వీ.రామారావు శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో వీటీసీ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.